సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఆయా ఈ వి ఎమ్ యూనిట్స్ ను స్ట్రాంగ్ రూమ్ లలో పార్లమెంటు, అసెంబ్లి నియోజక వర్గాల వారీగా భద్రపరచనున్నట్లు కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా కె మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎఫ్ సి ఐ గోడౌన్ లో ఉన్న ఈ వి ఎమ్ గోడౌన్ సందర్శించి, తగిన జాగ్రత్తలు తెలియ చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఈ వి ఎమ్ గోడౌన్ నుంచి సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఈ వి ఎమ్ యూనిట్స్ ను అసెంబ్లి నియోజక వర్గాల పరిధిలో ఏర్పాటు చేసిన తాత్కాలిక స్ట్రాంగ్ రూమ్ లకు తరలింపు చెయ్యడం జరిగిందన్నారు. ఏప్రియల్ 12 న పార్లమెంటు నియోజక వర్గాలకు చెందిన, ఏప్రియల్ 13 అసెంబ్లి నియోజక వర్గాల కు ఈవిఎమ్ యూనిట్ (బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్స్) అత్యంత భద్రత మధ్య పోలింగ్ కోసం పంపడం జరిగిందనీ అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు మేరకు తిరిగి ఆయా యూనిట్స్ సురక్షితంగా ఈవిఎమ్ గోడౌన్ తరలిస్తామని తెలిపారు. పార్లమెంటు, అసెంబ్లి సిగ్మెంట్ వారీగా వాటికి కేటాయించినా గదుల్లో భద్ర పరుచుటకు ఏర్పాట్లు చేయాలన్నారు.అందుకు అనుగుణంగా పార్టీషియన్ పనులు త్వరితగతిన పూర్తి చెయ్యాలని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట ఈవిఎమ్ నోడల్ అధికారి, ఆర్డీవో ఏ. చైత్ర వర్షిణి , ఆర్‌అండ్‌బి జిల్లా ఆర్‌అండ్‌బి అధికారి ఎస్బీవీ రెడ్డి, డిఈ బీబీవ్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

అర్చక దర్బార్

- అర్చక సంక్షేమంపై దృష్టి

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : భక్తునికి భగవంతునికి మధ్య అనుసంధానంగా అర్చకులు ఉంటారని వారి సంక్షేమానికి ఆయా ఆలయ ఈవోలు, సిబ్బంది పెద్దపీట వేయాలని దేవాదాయ శాఖ కాకినాడ జోన్ డిప్యూటీ కమిషనర్ మేడేపల్లి విజయరాజు సూచించారు. మంగళవారం కాకినాడలోని ధార్మిక భవన్ లో ఆయన అర్చక దర్బార్ నిర్వహించారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణాజిల్లాలకు సంబంధించి అర్చక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కనీసం రెండు నెలలకు ఒకసారి అర్చక సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి అర్చకుల సమస్యలు అడిగి తెలుసుకుని వాటి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా విజయరాజు వెల్లడించారు. పలు ఆలయాలకు సంబంధించి అర్చక వివాదాలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఈ ఓ లతో కూడా ఆయన చర్చించారు. ప్రతినెల మొట్టమొదటిగా అర్చకులకు చెల్లించాల్సిన జీతాలు, పడితరం, నందాదీపం ఇచ్చిన తరువాత మాత్రమే సిబ్బంది జీతం, ఇతర ఖర్చులుకు నిధులు వెచ్చించాలని సూచించారు. నెలల తరబడి అర్చకులకు జీతాలు ఇవ్వకపోతే వారు ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. ఈఓ లకు ప్రతినెలా ఒకటో తేదీనే జీతాలు వస్తున్నాయని దాంతో అర్చకుల కష్టాలు తెలియడం లేదు. అర్చకులు ఆవేదన కూడా అర్థం చేసుకోవాలని సూచించారు. అర్చకులకు ఎవరైనా ఈవోలు జీతాలు బకాయి పెడితే చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అర్చక ఈనాం భూములకు సంబంధించి అర్చకులు నుంచి భూములు తీసుకున్న కౌలు రైతులు శిస్తు చెల్లించకపోతే వాటిపై కూడా ఈవోలు దృష్టి సారించి ఆ శిస్తు వసూలు చేసి అర్చకులకు ఇప్పించేలా సహకరించాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మూడేళ్ళకోసారి పంట భూములకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతోంది అన్నారు. 95 శాతం పైగా శిస్తులు సక్రమంగా వసూలవుతున్నాయి అన్నారు. తూర్పుగోదావరి కి సంబంధించి 11 సంవత్సరాల లీజుకు కొన్ని భూములు కేటాయించడం జరిగింది అన్నారు. దేవాదాయ శాఖకు సంబంధించి పూర్తి పారదర్శకంగా రికార్డులు నిర్వహించాలని ఈవోలను ఆదేశించినట్లు తెలిపారు. అదే విధంగా తరచూ ఆలయాలను తనిఖీలు చేస్తూ భక్తులతో మాట్లాడడం జరుగుతోంది అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులనే భగవంతునిగా భావించి ఈవోలు, సిబ్బంది సేవలు చేయాలని అలాగే అర్చకులు వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, దీప ధూప నైవేద్యాలు గురించి వివరించడం యంత్ర తంత్ర మంత్ర విధానాలతో పూజా విధానాలు కొనసాగించాలి అన్నారు. దాతల సహకారం తీసుకుని ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైతే అన్నదానం నిర్వహిస్తున్నారో అక్కడ రుచి శుచి, పరిశుభ్రత పాటించాలని ఆదేశించినట్లు వెల్లడించారు. భక్తులతో మాట్లాడి వారి ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు. ఈ ఏడాది ఉగాది నుంచి ఇప్పటివరకు వరుసుగా మూడు జిల్లాలలోని ఆలయాలలో వార్షిక కళ్యాణాలు, ఉత్సవాలు, బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని, అంగరంగ వైభవంగా వీటిని నిర్వహించడం జరిగింది అన్నారు .కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ కమిషనర్ పులి నారాయణమూర్తి, సూపరింటెండెంట్ లు నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, ఈవోలు పాల్గొన్నారు.

ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన పెంపొందించుకోవాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అధికారులు ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ అధికారులను ఆదేశించారు. సార్వత్రిక ఎన్నికలు-2024లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్..జాయింట్ కలెక్టర్, పిఠాపురం రిటర్నింగ్ అధికారి ఎస్.రామ్‌సుందర్ రెడ్డితో కలిసి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంలలో పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్లు వారీగా ఫలితాలు వెల్లడిలో ఆర్వోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజెంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్, జేసీ..ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్, ఇతర ఎన్నికల అధికారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జె.నివాస్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణ తుది అంకానికి చేరుకుందని, జూన్ 4న జేఎన్టీయూలో నిర్వహించే ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో సాగేందుకు ప్రతి అంశంపైన ఆర్వోలు, ఏఆర్వోలు సంపూర్ణంగా అవగాహన పెంపొందించు కోవాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు 14 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్లను సమన్వయం చేసుకుంటూ ఆర్డీవోలు, ఏఆర్వోలు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. తొలుత జూన్ 4న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, పార్లమెంటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 31 నాటికి కౌంటింగ్ ఏజేంట్ల వివరాలు అందినవారికే ఆర్వోలు..ఏజేంట్లగా గుర్తింపు కార్డులు జారి చేయాలన్నారు. ఓటర్ల నిజమైన ఎంపిక సరైన ఓట్ల లెక్కింపులోనే వ్యక్తమవుతుందని, రౌండ్లు వారిగా వెల్లడించే ఫలితాలు ఖరారు విషయంలో ఆర్వోలు అప్రమత్తంగా వ్యవహరిస్తూ ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా మాక్ పోల్ డేటా వివరాలు సరిచూసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తరచుగా ఎదురయ్యే వివిధ సంఘటనలను ఏ విధంగా పరిష్కరించాలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పే నాయక్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్.టి.ఆర్. కు భారతరత్న ఇవ్వాలి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు

అల్లవరం, మేజర్ న్యూస్ : నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు యళ్ల దొరబాబు మాట్లాడుతూ ఎన్.టి.ఆర్. కు భారతరత్న ఇవ్వాలి అని అన్నారు. "కొందరి కీర్తి అజరామరం. తరతరాలు శాశ్వతం. భావితరాలకు ఆదర్శం. నందమూరి తారక రామారావుని ఈ రోజు గుర్తుచేసుకుంటూ, వారు ప్రజాజీవితంలో చేసిన సేవలకు భారతరత్న పురస్కారం సముచిత గౌరవం అని భావిస్తున్నాను. తెలుగు వారి ఈ చిరకాల కోరికని కేంద్ర ప్రభుత్వం తప్పక మన్నిస్తుందని ఆశిస్తున్నాను" అని బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు అన్నారు.

తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నతవ్యక్తి "ఎన్టీఆర్"

- నియోజక వర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి
- ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

కాకినాడరూరల్,మేజర్‌న్యూస్:తెలుగుజాతి గర్వించగల మహోన్నతవ్యక్తి దివంగత నందమూరి తారకరామారావు అని కాకినాడ రూరల్‌నియో జకవర్గకోఆర్డినేటర్‌పిల్లి సత్య నారాయణమూర్తి అన్నారు.మ ంగళవారం వలసపాకలలోని మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణమూర్తి స్వగృహం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు మధ్య తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసి శ్రేణులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఏ పిల్లి అనంత లక్ష్మి, కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్‌టీఆర్ దేనని అన్నారు. పేద, బడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజలో గుండెల్లో శాశ్వతంగా ఉండిపోతుందని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయని, పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారన్నారు. త్వరలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్దంగా ఉన్నారని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వారు అన్నారు. ఈ సందర్భంగా సుమారు 250 మంది మహిళలకు చీరలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఏంసి చైర్మన్ కర్రి వెంకటరాజు, టిడిపి నాయకులు బోళ్ల కృష్ణమోహన్, మండల అధ్యక్షులు సీతయ్య దొర, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు ప్రజల గుండె చప్పుడు, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం 'నందమూరి తారక రామారావు'

- కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కాకినాడ,మేజర్‌న్యూస్ : తెలుగుజాతి గొప్పతనాన్ని యవత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయులు తెలుగు ప్రజల గుండె చప్పుడు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని కాకినాడ సిటీ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు కాకినాడలో వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో వనమాడి కొండబాబు చిక్కాల రామచంద్రరావు, వాసిరెడ్డి ఏసుదాసు, మల్లిపూడి వీరు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. తొలుత అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వనమాడి కొండబాబు, చిక్కాల రామచంద్రరావు చేతుల మీదుగా వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ వద్ద నందమూరి తారక రామారావు బసవతారకం బస్ షెల్టర్ నందు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వనమాడి కొండబాబు, చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండె చప్పుడు ఆరాధ్య దైవం నటరత్న అన్న ఎన్టీఆర్ అని, సామాన్య కుటుంబంలో జన్మించి నాటక రంగంలో రాణించి సినీ రంగంలోకి ప్రవేశించి, సాంఘీక, పౌరాణిక, ఆధ్యాత్మిక పాత్రలు పోషించి, సినిమాలలో నటించి ఆయన ఏమిటో నిరూపించుకున్న తర్వాత తనను అత్యధికంగా ఆదరించిన తెలుగు ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో రాజకీయ రంగంలోకి ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత అన్న ఎన్టీఆర్ కి మాత్రమే దక్కుతుందని, ప్రతీ పేద వాడికి కూడు, గుడ్డ, నీడ, అందించాలని ఆశయంతో సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో పేద వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఆర్థిక చేయూతను అందించిన మహనీయులు అన్న ఎన్టీఆర్ గారిని, అన్న ఎన్టీఆర్ ఆశీస్సులతో చంద్రబాబు సారధ్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి అత్యంత మెజార్టీతో ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, కొల్లా బత్తుల అప్పారావు, తాజుద్దీన్, బొబ్బిలి గోవిందు, బచ్చు శేఖర్, అమన్ జైన్, ఎం.డి. ఖాన్, ఎస్.కె రహీం, ఎండి ఆన్సర్, మల్లాడి గంగాధరం, నల్లూరి శ్రీనివాసరావు, గాది శివరామకృష్ణ, గంజి గోపి, జిలాని, గడ్డం పూర్ణ చంద్రశేఖర్, కొల్లు కుమారి పల్లివెల లక్ష్మి, రిక్కా లక్ష్మి, వీరంరెడ్డి వెంకటలక్ష్మి, వడిసెల దాలమ్మ, బంగారు సత్యనారాయణ, కేవీస్ మూర్తి, ముగ్గుల్ల బాబురావు, చింతలపూడి రవి, చొల్లంగి వీరబాబు, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోపిశెట్టి బూరయ్య, పాలిక నాని, చెన్నంశెట్టి గోవిందరాజు, వాసంశెట్టి చిట్టప్ప, బుంగా నాగరాజు, చిట్నీడి దార, అంగాడి దుర్గారావు, పసగడుగుల శేషగిరిరావు, జాన్ వెస్లీ, గొరుసు దుర్గారావు, కోడూరు పెద్ద, అమలకంటి బలరాం, గుమ్మల్ల చిన్న, కేలంగి ప్రసాద్, పెన్నంరెడ్డి బుజ్జి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు

- రిటర్నింగ్ అధికారి జే వెంకట్రావు

కాకినాడ, మేజర్ న్యూస్ : జూన్ 4వ తేదీన జరగనున్న ఎన్నికల కౌంటింగ్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కాకినాడ సిటీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జే.వెంకట్రావు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక జేఎన్‌టీయూకే ఆవరణలో ఈవీఎంలను భద్రపరచిన స్ట్రాంగ్ రూములను సందర్శించారు. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. విధుల్లో ఉన్న పోలీస్, ఇతర ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఓ మాట్లాడుతూ స్ట్రాంగ్‌రూముల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసామని చెప్పారు. కేంద్రబలగాలతో పాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుల ద్వారా స్ట్రాంగ్ రూములపై నిరంతర నిఘాను ఉంచామని అన్నారు. అలాగే స్ట్రాంగ్‌రూముల పరిసరాల్లో సీసీ కెమెరాలతో కూడా నిఘా ఉంచామని, వీటన్నింటినీ పర్యవేక్షించేందుకు ఇద్దరు గెజిటెడ్ అధికారులను కూడా నియమించామని తెలిపారు. అనంతరం జేఎన్‌టీయూకే ఆవరణలోని కౌంటింగ్ కేంద్రాన్ని కూడా ఆర్ఓ పరిశీలించారు. అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించి విధుల్లో ఉన్న సిబ్బందికి సూచనలు ఇచ్చారు. కౌంటింగ్ నిర్వహణలో ఎటువంటి లోటుపాట్లు తలెత్తకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలియజేసారు.

ప్రశాంతంగా ముగిసిన సప్లిమెంటరీ లెక్కలు పేపర్ పరీక్ష

కాకినాడ,మేజర్‌న్యూస్ :పదవతరగతి అడ్వాన్సు సప్లిమెంటరీ పరీక్షలులో భాగంగా మంగళవారం నాడు లెక్కలు పేపర్ పరీక్ష జరిగినదని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి 02 పరీక్షా కేంద్రాలును, అసిస్టెంట్ కమీషనర్ 02 పరీక్షా కేంద్రాలును మరియు తనిఖీ అధికార్లు 09 పరీక్షా కేంద్రాలును తనిఖీ చేయడం జరిగినదన్నారు. మొత్తం 4117 విద్యార్థులకు గాను లెక్కలు పేపర్ పరీక్షకు 2462 మంది విద్యార్థులు హాజరయినారు, 1655 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు అయినారని తెలిపారు.
లెక్కలు పేపర్ పరీక్ష అన్ని పరీక్షా కేంద్రాలలోను ప్రశాంతంగా జరిగినదని మరియు బుధవారం భౌతిక శాస్త్రం పరీక్ష జరుగునని ఈ పరీక్ష సమయం గం.9:30ల నుండి గం. 11:30ల వరకు జరుగునని, ఇది విద్యార్థుల తల్లిదండ్రులు గమనించగలరని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ తెలియచేసినారు.

కాకినాడ చిన్నారికి కమిషనర్ అభినందన

- ఐదు నెలలకే జస్విక శ్రీ అపార మేధస్సు ప్రదర్శన

కాకినాడ, మేజర్ న్యూస్ : కేవలం ఐదు నెలల చిరుప్రాయంలోనే ఒ చిన్నారి అపార మేధస్సును ప్రదర్శించి నోబుల్ వరల్డ్ రికార్డులో స్థానం పంపాదించింది. కాకినాడకు చెందిన జస్విక శ్రీ ప్రదర్శించిన మేధాశక్తికి అబ్బురపడిన కార్పొరేషన్ కమిషనర్ జే.వెంకటరావు ఆచిన్నారితో పాటు తల్లిదండ్రులను అభినందించారు. ఈమేరకు మంగళవారం సాయంత్రం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ జే.వెంకటరావు చేతుల మీదుగా నోబుల్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు పంపిన ధృవపత్రాన్ని అందుకున్నారు. జస్విక శ్రీ రెండు నెలల వయసు నుంచే తన మేధస్సును ప్రదర్శించడం మొదలుపెట్టింది. ఐదు నెలల వయసు వచ్చేసరికి పక్షులు, జంతువులు, వెజిటబుల్స్, రంగులు, ఆకారాలు, వృత్తులను గుర్తుపట్టడంతో ఆ వీడియోను రికార్డు చేసిన తల్లిదండ్రులు నోబుల్ వరల్డ్ రికార్డు సంస్థకు పంపారు. అప్పటికే నమోదు కాబడి ఉన్న రికార్డును జస్విక శ్రీ బ్రేక్ చేసినట్లు తెలుపుతూ ఆ సంస్థ ప్రతినిధులు ధృవపత్రాన్ని పంపారు. జస్విక శ్రీ తల్లిదండ్రులు అవసరాల శేషగిరి, పరిమళ. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే చిన్నారి ప్రతిభా పాటవాలు బయటడ్డాయని కమిషనర్ జే వెంకటరావు కొనియాడారు.

ఉపాధి హామీ పనులలో నాణ్యత అవుసరం- డిపిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : జిల్లా పంచాయతీ అధికారి మరియు ఉపాధి హామీ పథకం సహాయ ప్రాజెక్టు అధికారి డి.రాంబాబు మంగళవారం అల్లవరం మండలంలోని గుండేపూడి, దేవగుప్తంలో నిర్వహిస్తున్న పంట కాలవల్లో తూడు, చెత్త తొలగింపు పనులను ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్‌తో కలిసి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా డిపిఓ ఉపాధి కూలీలను, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, మేట్స్‌ను పనుల నాణ్యత పై ప్రశ్నించారు. కనీసం 4 గంటలు పనిచేయాలని, కొలతలు ప్రకారం తవ్వకాలు ఉండాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి ఉపాధి హామీ కూలీలకు వారి గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. పంచాయతీ కార్యదర్శులు తరచూ మస్తర్ తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎంపిడిఓ తరచూ క్షేత్ర స్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులు తనిఖీ చేయడంపై అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఈఓఆర్డీ ఎన్.సత్యనారయణ, కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, టిఎ అనిల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

ఓడిఎఫ్ సర్వే త్వరగా పూర్తి చేయండి- డిపిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : జిల్లా పంచాయతీ అధికారి డి.రాంబాబు మంగళవారం ఎంట్రి కోన సచివాలయం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యదర్శిని, సచివాలయం సిబ్బందిని బహిరంగ మల విసర్జన సర్వే పురోగతిపై ప్రశ్నించారు. త్వరగా సర్వే యాప్‌లో నమోదు చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ సిబ్బంది హాజరు తనిఖీ చేసి ఉదయం సాయంత్రం హాజరు యాప్‌లో విధిగా హాజరు నమోదు చేయాలని, పని వేళల్లో సిబ్బంది సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని, అధికారిక పనులపై బయటకు వెళ్తే మూవ్మెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్, ఈఓఆర్డి ఎన్.సత్యనారయణ, కార్యదర్శి జ్యోతి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యసాధనకు వ్యక్తిత్వ వికాసం ముఖ్యం

కాకినాడ, మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో లక్ష్యసాధనకు వ్యక్తిత్వ వికాసం ముఖ్యమని సైకాలజిస్టు, మోటివేషనల్ స్పీకర్ యాళ్ళ జయకృష్ణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కుళాయి చెరువు పార్క్ లోని గాంధీనగర్ శాఖా గ్రంథాలయములో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమం 13వ రోజు మంగళవారం నాడు యాళ్ల జయకృష్ణ వచ్చి పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పలు కథలను ఆయన చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో లక్ష్యసాధనకు వ్యక్తిత్వ వికాసం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ పి.వీరబాబు డ్రాయింగ్ మరియు పేపర్ క్రాఫ్ట్‌లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

శిధిలావస్థలో పోలీస్ క్వార్టర్స్

-జగ్గంపేట పోలీస్ శాఖకు కోట్ల రూపాయిల ఆస్తులు

-దశాబ్దకాలంగా పట్టించుకోని ప్రభుత్వం, ఉన్నతాధికారులు

-క్వార్టర్స్ పాడైపోవడంతో అద్దె ఇళ్లలోనే పోలీసులు

జగ్గంపేట, మేజర్న్యూస్ : కాకినాడ జిల్లాలోని జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో పోలీస్ క్వార్టర్స్ శిధిలావస్థకు చేరుకున్నాయి. పెద్దాపురం సబ్ డివిజన్ పరిధిలో జగ్గంపేట పోలీస్ సర్కిల్ కార్యాలయం పక్కనే పోలీస్‌క్వార్టర్స్‌ను1990లోపోలీస్‌సిబ్బందికిఅందుబాటులోకి తీసుకొచ్చారు. సుమారు 16 క్వార్టర్స్ ను నిర్మించడం జరిగింది. గతంలో ఇక్కడ పనిచేసిన పోలీసులంతా ఈ క్వార్టర్స్ లోనే కుటుంబాలతో ఉండేవారు. రానురాను క్వార్టర్స్‌శిధిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతానికి పూర్తిస్థాయిలో శిధిలావస్థకు చేరుకోవడంతో క్వార్టర్స్ నిరుప యోగంగా మారింది. స్లాబు పెచ్చులూడిపోయి, గోడలు బీటలు వారి, తలుపులు, కిటికీలు విరిగిపోయి అధ్వానంగామారాయి. వివిధకేసుల్లోపట్టుబడిన వాహనాలను ఆ క్వార్టర్స్ ప్రాంగణంలో ఉంచుతున్నారు. క్వార్టర్స్ నిండా మొక్కలు పెరిగిపోయి చిట్టడివిలా మారిపోయింది. పోలీస్ క్వార్టర్స్ శిదిలావస్థకు చేరడంతో వివిధ ప్రాంతాల నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చే పోలీసులు అద్దె ఇల్లు కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో సమయంలో అద్దె ఇళ్లు కూడా దొరకని పరిస్థితి నెలకొంటుంది. నెలలు తరబడి ఫ్యామిలీని వదిలి ఇక్కడ ఏదొక చోట ఉంటూ అద్దె ఇళ్లు దొరికాక ఫ్యామిలీతో ఇక్కడికి షిఫ్ట్ అవుతున్నారు. కేవలం క్వార్టర్స్ లేకపోవడంతో ఎంతో మంది పోలీసు సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అద్దె ఇళ్లు దొరికినప్పటికీ అద్దె ఎక్కువగా ఉంటున్న తప్పనిసరి పరిస్థితుల్లో అద్దెకు ఉండాల్సి వస్తుందని పలువురు సిబ్బంది తెలిపారు. క్వార్టర్స్ లో ఉన్న 16 భవనాలు కూడా పూర్తిగా శిధిలమైపోయి దాదాపు దశాబ్దకాలం గడుస్తున్న ఉన్నత స్థాయి అధికారులుపట్టించుకోవడంలేదు. ప్రభుత్వాలు మారిన పోలీసుశాఖపైప్రజాప్రతినిధులు దృష్టిపెట్టలేకపోయారు. ఇప్పటికైనా రాబోయే ప్రభుత్వమైనా దీనిపై దృష్టిసారించి పోలీస్ క్వార్టర్స్ పునఃనిర్మించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-జగ్గంపేట పోలీస్ శాఖకు కోట్లాది రూపాయిల భూములు

జగ్గంపేట పోలీస్ శాఖకు కోట్లాది రూపాయిలు విలువ చేసే భూములు జగ్గంపేటలో ఉన్నాయి. జగ్గంపేట సెంటర్లో ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా అటు హైవే సర్వీసు రోడ్డును, ఇటు కాకినాడ వెళ్లే ప్రధాన రహదారిని అనుకుని స్థలమొకటుంది. అదేవిధంగా గోకవరం రోడ్డులోని సాయిబాబా గుడి వద్ద ట్యాక్సీ స్టాండ్ స్థలం కూడా పోలీస్ శాఖకు చెందినదే. ఈరెండు స్థలాలు ఇప్పటి ధరల ప్రకారం కోట్ల రూపాయలు పలుకుతాయి. గతంలో సెంటర్లో ఉన్న స్థలంలో రాజమండ్రి సెంట్రల్ జైల్ బంక్ తరహాలో బంక్ నిర్మించి ఖజానాకు ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందించారని వార్తలు వచ్చినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. అంతేకాకుండా ఆ ప్రాంతంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తామని గత ప్రభుత్వాలు చెప్పిన వాటిని పట్టాలెక్కించలేకపోయారు. మరి కొన్ని రోజుల్లో కొత్త ప్రభుత్వం ఏర్పటవుతున్న తరుణంలో జగ్గంపేట పోలీస్ శాఖ పై ప్రత్యేక దృష్టి పెట్టి పోలీస్ శాఖకు సంబంధించిన భూముల్లో షాపింగ్ కాంప్లెక్స్ లేదా పెట్రోల్ బంక్ వంటి ఏదొక ప్రజావసరాలకు ఉపయోగపడే వాటిని ప్రభుత్వమే నిర్మిస్తే వాటి ద్వారా ప్రభుత్వ ఖజానాకు నిధులు తెచ్చిన వారవుతారని ప్రజలు మాట్లాడుకుంటున్నారు.

కానూరులో ఆసరా పథకం అవకతవకలు వాస్తవమే

-ఎంక్వయిరీ రిపోర్ట్ అధికారులకు అందజేస్తా

-డిఆర్డిఏ ఏసి రాజబాబు

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండల కానూరు గ్రామంలో ఆసరా పథకం నిధులు దుర్వినియోగంపై డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ మూర్తి ఆదేశాల మేరకు విచారణ అధికారిగా ఏరియా కోఆర్డినేటర్ రాజాబాబు మే 28 వ తేదీ మంగళవారం కానూరు గ్రామానికి వచ్చి డ్వాక్రా సంఘాల్లో ఆసరా పథకం నిధులు రాని బాధిత మహిళలు ఆరోపణలన్నీ విని సంబంధిత రికార్డులు పరిశీలించారు. తదుపరి కానూరు యూనియన్ బ్యాంకు బ్రాంచ్ కి వెళ్లి ఆసరా పథకం సొమ్ము ఏ ఏ ఖాతాల్లోకి వెళ్ళింది పరిశీలించారు ఆసరా నిధులు పక్కదారి పట్టాయని అందుబాటులో లేని బ్యాంక్ అకౌంట్లు అందజేయని మహిళల సొమ్ములు గ్రామ సంఘం లీడర్ ఎకౌంటుకు జమ అయిన విషయాన్ని గమనించి ఆ సొమ్ములు తిరిగి ఆయా సంఘాల పొదుపు ఖాతాలలోకి మళ్లించమని ఆదేశించడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ విచారణ సందర్భంగా బాధిత మహిళలు గ్రామ సంఘాల నాయకులు అధికారులతో చర్చించి ఒక నివేదికను తయారు చేశాను అని ఆ నివేదికను ప్రాజెక్ట్ డైరెక్టర్ కు అందజేస్తానని బాధ్యులు పై తగు చర్యలు తీసుకునే అధికారం ప్రాజెక్టు డైరెక్టర్ కు మాత్రమే ఉందని ఆయన అన్నారు ఇదేవిధంగా పెరవలి మండల వ్యాప్తంగా ఉన్న సంఘాలలో కూడా తనిఖీలు చేయమని ఏపీఎం నాగరాజు ను ఇతర అధికారులను కోరినట్లు ఆయన తెలియజేశారు.

పేదల ఆశ జ్యోతి ఎన్.టి.ఆర్- పాటి చలపతి

ఎటపాక, మేజర్ న్యూస్ : పేదల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు అని టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి అన్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వేడుకలను అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామంలో మంగళవారం టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎటపాక ఎంటిటిసి దొంతు మంగేశ్వర రావు, టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు, రైతు సంఘం అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు, బొల్లా పుల్లయ్య కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు అందించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి మాట్లాడుతూ సినీ రంగంలో తన నటనతో నందమూరి తారక రామారావు రారాజుగా నిలిచారని ఆయన అన్నారు. పేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారని, తెలుగుజాతికి మంచి గుర్తింపు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్ దే అని, చలనచిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, కిలారి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, రావి మాధవరావు, బొల్లా పుల్లయ్య, బానోత్ సక్రు, అలవాల వెంకట్రావు, పాటి సంపత్, దుద్దుకూరు రాము, దాడి ప్రవీణ్, సగుర్తి ప్రసాద్, బద్దులూరి తిరుమలేశ్వర్రావ్, దాడి చిన్న, సూరయ్య దాడి, రామకృష్ణ బండారుపల్లి, హరినాథ్ బాబు, బాచినేని శ్రీకాంత్, లంక హరీష్, పాలడుగు నవీన్, సరిహద్దు వెంకన్న, పుట్టగుంట కిషోర్, రెడ్డిబోయిన సాయిబాబు, రాసాల చంటి, వెంకటేశ్వర్లు సద్దేనపు, సత్యనారాయణ రాసాల, మధుబాబు బంటు, వెంకయ్య జట్ల,నాగేశ్వరరావు చింతకాయల,శీను చిక్కాల, సత్యం దుద్దుకూరు, హరినాథ్ బాబు, కొర్రపాటి సాయి, కొత్త శ్రీకాంత్, కొత్తూరుతి గోపాలకృష్ణ, కొత్తూరుతి కోటయ్య, ఎల్లంకి రామకృష్ణ మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఆత్రేయపురంలో పార్టీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేరవరంలో ముళ్ళపూడి భాస్కరరావు, అంకంపాలెంలో కరుటూరి నరసింహారావు, ఉచ్చిలి లో తోటకూర సుబ్బరాజు, లొల్లలో సర్పంచ్ కాయల జగన్నాథం, మెర్లపాలెం లో సర్పంచ్ మెర్ల రాము, వద్దిపర్రులో జజ్జవరపు హరిబాబుతో పాటు పలు గ్రామాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్‌రాజు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశం నలువైపులా చాటిచెప్పిన మహానీయుడు ఎన్టీఆర్ అని, రాష్ట్రానికి దేశానికి ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు.

బలహీన వర్గాల రాజకీయ ఉన్నతి ఘనత ఎన్టీఆర్ దే

అంబాజీపేట, మేజర్ న్యూస్ : తెలుగు జాతి గొప్ప తనాన్ని యవత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహా నటుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 101వ జయంతిని పి.గన్నవరం నియోజకవర్గ టిడిపి కొ-కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ స్వగృహంల పుల్లేటికుర్రులో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య ఘనంగా జరిగింది. ముందుగా అన్న ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తనను అత్యధికంగా ఆదరించిన తెలుగు ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి బడుగు బలహీనవర్గాలను రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత అన్న ఎన్టీఆర్‌కి మాత్రమే దక్కుతుందని అన్నారు. జరిగిన ఎన్నికల్లో అన్న ఎన్టీఆర్ ఆశీస్సులతో కూటమి అత్యంత మెజార్టీతో ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమని అన్నారు. ఈ వేడుకలలో సర్పంచ్ జల్లి బాలరాజు, పబ్బినీడి రాంబాబు, మట్టపర్తి చంద్రశేఖర్, చిన్నం బాలవిజయరావు, రవణం రాము, పెదపూడి శ్రీనివాసరావు, చిక్కం పల్లంరాజు, గంగుమళ్ళ వీరభద్రం, దొమ్మేటి సురేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

యోగాతోనే ఆరోగ్యం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : అంబాజీపేట శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన వేదిక కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ జి.శ్రీనివాస్ అధ్యక్షతన విద్యార్థులకు యోగా పై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో శ్రీ స్వామి వివేకానంద యోగా గురువు యోగా శ్రీనివాస్ ఉన్నారు. ఈ సందర్భంగా యోగా శ్రీనివాస్ మాట్లాడుతూ యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చని, చిన్నతనం నుండి యోగాలోని ప్రణాయాలు చేయడం వల్ల మానసిక ఉల్లాసాన్ని పొంది మేధాశక్తి పెంచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయాల రీడర్లు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు

ఏలేశ్వరం, మేజర్ స్కూల్ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 101 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మూది నారాయణ స్వామి, పట్టణ నాయకులు బొదిరెడ్డి గోపీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో భాగంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి అంజలి ఘటించి కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపీ మాట్లాడుతూ ఎన్టీఆర్ చిరస్మరణీయుడని అన్నారు. ఆంధ్రుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్ జయంతి పండుగ ప్రతి సంవత్సరం మహానాడు వేదికగానిర్వహించుకుంటామని ఈ సంవత్సరం ఎన్నికల కారణంగా మహానాడు నిర్వహించలేక పోవడం జరిగిందనితెలిపారు. పార్టీ కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నామని పేదవాడికి సంక్షేమంటే ఏంటో తెలియజేసిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు ఎండగుడి నాగబాబు పెద్ర శీను, కోణాల వెంకటరమణ,గట్టిం పెదకాపు,రుచి రమేష్ పలివేల శివాజీ,మామిడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

లెక్కింపు ప్రక్రియ ప్రశాంత, పారదర్శక రీతిలో నిర్వహించడంలో అందరూ సహకరించాలి

కాకినాడ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కొరకు అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టామని, లెక్కింపు ప్రక్రియ ప్రశాంత, పారదర్శక రీతిలో నిర్వహించడంలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు సహకరించాలని జిల్లా కలెక్టర్ జె.నివాస్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టు హాలులో నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల బరిలోని అభ్యర్థులతో సమావేశం నిర్వహించి ఈ నెల 4వ తేదీన కాకినాడ జెఎన్టియూలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణకు ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా చేపట్టిన ఏర్పాట్లు, లెక్కింపు సందర్భంగా అభ్యర్థులు, ఏజెంట్లు పాటించాల్సిన మార్గదర్శకాలను వివరించారు. ఓట్ల లెక్కింపునకు సంబంధించి కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు, సూక్ష్మ పరిశీల కులకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అభ్యర్థులు తమ కౌంటింగ్ ఏజెంట్ల వివరాలు, ఫొటోలను ఈ నెల 31వ తేదీలోపున అందజేయాలని కోరారు. జూన్ నాలుగో తేదీ ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో అసెంబ్లీ నియోజక వర్గానికి 14, పార్లమెంట్ నియోజక వర్గానికి 14 టేబుళ్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు కొరకు ప్రత్యేక టేబళ్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రతి రౌండ్ పూర్తి కాగానే ఫలితాలను వెల్లడించేలా ఏర్పాటు చేసామన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రధాన ఎన్నికల ఏజెంట్లు, లెక్కింపు సిబ్బందికి కౌంటింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు వీలుగా కాకినాడ నగరంలో ట్రాఫిక్ ను నియంత్రిస్తున్నామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద, చట్టూ పటిష్టమైన బందోభస్తును ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డా. డి.తిప్పేనాయక్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పలువులు పోటీలోని అభ్యర్థులు పాల్గొన్నారు.

పేదల హృదయాలో చిరస్మరణీయుడు ఎన్టీఆర్ - మువ్వా శ్రీనివాస్

ఎటపాక,మేజర్న్యూస్: పేదలహృదయాలలో చిరస్మరణీయుడు నందమూరి తారక రామారావు అని అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ అన్నారు. టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 101వ జయంతి ఉత్సవాలు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక గ్రామంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగానందమూరి తారకరామా రావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి పలువురి నాయకులకు అందించారు. ఈ సందర్భంగా మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్టీ ఆర్ తన నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించుకుని, ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి, విలక్షణ నటుడిగా, రాజకీయ నాయకుడిగా ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన ఎన్.టి.ఆర్. అన్ని రంగాల్లో తన దైన ముద్ర వేశారని ఆయన కొనియాడారు. ఆయన ఆశయాలను నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని ఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలో అధికారంలోకి తెచ్చిన ఘనత ఎన్‌టీఆర్‌దేనని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టారని అన్నారు. నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రజలో గుండెల్లో శాశ్వతంగా ఉండిపోతుందని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి, ప్రజలకు మంచి చేయాలనే తపనే ఒక సామాన్య రైతు బిడ్డ అయిన తారక రాముడిని మహా నాయకునిగా తీర్చిదిద్దాయని, పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వడమే అధికారానికి అర్థం అని చెప్పి, ఆచరించి చూపారన్నారు. ప్రజల అభ్యున్నతే ఏకైక లక్ష్యంగా పనిచేసిన ఎన్టీఆర్ అన్ని వర్గాల ప్రజల ఆత్మబంధువు అయ్యారన్నారు. త్వరలో ఈ రాష్ట్రాన్ని పరిపాలించడానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసి గోదేటి రవి కుమార్, కన్నాయిగూడెం గ్రామ కమిటీ సభ్యులు భద్రరావు, టీడీపీ నాయకులు తుర్రం సూర్యం, గిరిజన నాయకులు ఊకె ముత్తయ్య, కోడి కాంతారావు, పసుపులేటి రాంబాబు, మువ్వా రాము, అనుగోజ్ మురళి, డేగల నరసింహారావు, రమేష్ తోట, సూరిశెట్టి సత్యనారాయణ, రసాల శ్రీను, బానోత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అన్నిశెట్టికి అశ్రునివాళి

యు.కొత్తపల్లి, మేజర్ న్యూస్ : కొత్తపల్లి మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎమ్మెల్యే అన్నిశెట్టి బుల్లబ్బాయి రెడ్డి గత కొంతకాలం నుంచి అనారోగ్యం బారిన పడి మంగళవారం ఉదయం ఆయన సొంత గ్రామం అయిన నాగులపల్లి గ్రామంలో ఉన్న ఆయన స్వగృహం నందు తుది శ్వాస విడిచారు. మొదటిసారిగా 1989 నుండి 1994 వరకు, రెండవసారి 2004 నుండి 2009 వరకు సంపర్ ఎమ్మెల్యేగా మరియు విజయనగరం ఆర్టీసీ రిజ్వనల్ చైర్మన్‌గా ఆయన బాధ్యతలు నిర్వహించారు. ఆయన ఎమ్మెల్యేగా ఉండగా ఉప్పాడ సముద్రపు కోతకు గురికాకుండా జియో ట్యూబ్ 2006 సంవత్సరంలో తీసుకువచ్చిన ఘనత కూడా మాజీ ఎమ్మెల్యే అన్నిశెట్టి బుల్లబ్బారెడ్డి కే దక్కింది. ఎంతోమందికి ఇళ్ల స్థలాలు, ఎంతమందికి ఉద్యోగ అవకాశాలు తదితర సహాయాలతో ఎవరికేం సహాయం కావలసివచ్చినా తానున్నానంటూ ముందుండేవారు. కాకినాడ జిల్లా సంపర్ ఎమ్మెల్యేగా విధులు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే అన్ని శెట్టి బుల్లబ్బాయి రెడ్డికి అందరివాడిగా, మంచి మనిషిగా ఎంతో మంచి పేరు ఉంది. ఎంతోమంది పేద ప్రజల ఇళ్లలో దేవుని చిత్రపటం పక్కన ఈయన చిత్రపటం పెట్టుకున్న గృహాలు కూడా ఎన్నో ఉన్నాయి. ఆయన భౌతిక గాయాన్ని చూసేందుకు మండలం నుండి మరియు జిల్లా నుండి ఎందరో నాయకులు, ఆయన అభిమానులు అధిక సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆయన మరణించారని తెలుసుకున్న మరుక్షణం నుంచి మండలమంతా ఒక్కసారిగా శోకసముద్రంలో మునిగింది. మన మండలంలోని లాస్ట్ ఎమ్మెల్యేగా చేసిన ఘనత కూడా ఆయనదే ప్రస్తుతానికి. నివాళులర్పించిన వారిలో కాకినాడ పార్లమెంట్ సభ్యులు, పిఠాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వంగా గీత విశ్వనాథ్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు రావు చిన్నారావు, కొత్తపల్లి మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆనాల సుదర్శన్, అమీనాబాద్ సర్పంచ్ నక్క మణికంఠ, ఉప్పాడ సర్పంచ్ ఉమ్మడి మేరీ జాను, అమీనాబాద్ మాజీ సర్పంచ్ విజయ్ కుమార్, వైఎస్ఆర్సిపి యువ నాయకులు, బీసీ నాయకులు ఆదిమూలం గంగాధర్, బుల్లబ్బాయి రెడ్డి అభిమానులు, జిల్లా ఆయన అభిమానులు తదితరులు ఉన్నారు. వచ్చిన వారంతా అనీశెట్టి బుల్లబ్బాయిరెడ్డి వారి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు.

మండల టాపర్‌గా శ్రీవిద్య విద్యార్థిని

ఏలేశ్వరం, మేజర్ స్కూల్ : శ్రీవిద్య స్కూల్ ఎస్ఎస్సి 2023-24 పరీక్షా ఫలితా లలో రీ వెల్యూషన్ లో మండలంలో అత్యధిక మార్కులు 590/600 సాధించిన స్కూల్ టాపర్ గంపా తులసి ప్రియ ను మండల విద్యాశాఖాదికారు లు భూసరి అబ్బాయి, వరలక్ష్మి లు పుష్పగుచ్చంతో అభినందనలు తెలియ చేసారు. శ్రీవిద్య స్కూల్ కరెస్పాండెంట్ తిరగతి వేణి మాట్లాడుతూ తమ విద్యా సంస్థ మంచి మార్కులు తో పాటు మంచి విలువలు తో కూడిన నాణ్యమైన విద్య ను గత 22 సం. లుగా ఈ ప్రాంత విద్యార్థులకు అందిస్తున్నదని తెలిపారు. ప్రిన్సిపాల్ తిరగటి దమయంతి మాట్లాడుతు మన ప్రాంత విద్యార్థులను పట్టణ ప్రాంత విద్యార్థులతో పోటీపడే విదంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. పరీక్ష కు హాజరయిన 46 విద్యార్థులు ప్రధమ శ్రేణి లో నూరు శాతం ఉత్తీర్ణతను సాధించడం గర్వం గా ఉందని తెలిపారు ఈ కార్యక్రమం లో స్కూల్ విద్యార్థులు, తల్లి తండ్రులు గంప సాయి పవన్ స్కూల్ ఉపాధ్యాయ బృందం, పలువురు పుర ప్రముఖులు విద్యార్థిని కు అభినందనలు తెలియజేయడం జరిగింది.

అబ్బురపరిచిన పనసకాయ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : స్థానిక ప్రధాన కూడలిలో కుంపట్ల నాగేశ్వరావు పండ్లకొట్టులో పనసకాయ చూపరులను అబ్బురపరుస్తోంది. రైతు తోటలో పనస చెట్టుకు అతిపెద్ద పనసకాయ కాసింది. అంబాజీపేట పళ్ళ వ్యాపారి కుంపట్ల నాగేశ్వరావు కొట్టుకు అమ్మకానికి పెట్టడంతో చూపరులను ఆకట్టుకుంది.పండ్లవ్యాపారి నాగేశ్వ రావు మాట్లాడుతూ ఈ పనసకాయ అతిపెద్దదని, దాదాపుగా 2000 నుండి 2500 వరకు ధర పలుకుతుందని తెలిపారు.

ఋతుక్రమం, ఆరోగ్యం, పరిశుభ్రత దినోత్సవం- 2024

-2030 నాటికి రుతుస్రావాన్ని సాధారణ జీవిత వాస్తవంగా చేయడం లక్ష్యం
-డిఎంహెచ్‌ఓ డా. వెంకటేశ్వరరావు

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : 2030 నాటికి రుతుస్రావాన్ని సాధారణ జీవిత వాస్తవంగాచేయడంఅనేథీమ్‌తో జరుపుకుంటున్నామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా.కే.వెంకటేశ్వరరావు అన్నారు. ప్రపంచ మెన్స్రువల్ హైజీన్‌డే2024ను పురస్కరించుకొని మంగళవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో వైద్యుల వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కే వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ 2030 నాటికి రుతుస్రావాన్ని సాధారణ జీవిత వాస్తవంగా చేయడం" అనే థీమ్ తో ప్రపంచ మెన్స్రువల్ హైజీన్ డే 2024ను జరుపుకుంటున్నారన్నారు. ఈ సంవత్సరం యొక్క థీమ్ రుతుస్రావం చుట్టూ ఉన్న మౌనాన్ని మరియు అవమానాన్ని తొలగించే ఆవశ్యకతను మరియు 2030 నాటికి రుతుస్రావ హైజీన్ నిర్వహణను ఆరోగ్యం, విద్య, మరియు లింగ సమానత్వ కార్యక్రమాలలో సమగ్రంగా భాగం చేసే ఆవశ్యకతను తెలియజేస్తుందన్నారు.ఈ సంవత్సరం ప్రచారం యొక్క దృష్టి రుతుస్రావం వల్ల ఎవరూ అడ్డుకట్టకు గురికాకూడదని, రుతుస్రావాన్ని సాధారణంగా భావించడం ద్వారా, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తమ రుతుస్రావాన్ని సురక్షితంగా, శుభ్రంగా, మరియు గౌరవంగా నిర్వహించుకునే హక్కు అందరికీ ఉండేలా చేయవచ్చునన్నారు.

- ప్రధాన లక్ష్యాలు:రుతుస్రావ హైజీన్ నిర్వహణ అవగాహన పెంపొందించడం, పాఠశాల విద్యలో సమగ్ర రుతుస్రావ విద్యను ప్రోత్సహించడం ద్వారా యువతకు రుతుస్రావ ఆరోగ్యం గురించి జ్ఞానంతోపాటుపోరిఅవగాహన కలిగివుందడం.ముఖ్యంగా అణచివేతకు గురైన సమాజాల్లోని అందరికీ రుతుస్రావ ఉత్పత్తులు మరియు పారిశుద్ధ్య సౌకర్యాలను అందుబాటులో ఉండే విధంగా తెలియజేయడం, రుతుస్రావం చుట్టూ ఉన్న సామాజిక మూలాలు మరియు అవమానాలను సామూహిక ప్రమాణాలతో మరియు ప్రజా సంభాషణల ద్వారా తొలగించడం, పాలసీ సమగ్రత - జాతీయ మరియు గ్లోబల్ ఆరోగ్య విధానాలలో రుతుస్రావ ఆరోగ్యాన్ని ప్రాముఖ్యతగా ఉంచే విధంగా కృషి. ఈ అంశంపై పాఠశాలలు మరియు కమ్యూనిటీ సెంటర్‌లు రుతుస్రావ ఆరోగ్యం గురించి యువతకు అవగాహన కల్పించే వర్క్‌షాప్‌లు మరియు సదస్సులు నిర్వహిస్తారన్నారు. వితరణ డ్రైవ్‌లు- ఎన్జీఓలు మరియు స్థానిక సంస్థలతో భాగస్వామ్యం చేసి అవసరమైన వారికి రుతుస్రావ హైజీన్ ఉత్పత్తులను పంపిణీ చేయడం. రుతుస్రావ హైజీన్ హక్కుగా ఉండేలా చర్యలు తీసుకొని, 2030 నాటికి, రుతుస్రావం ఎలాంటి వ్యక్తిగత సామర్థ్యానికి అడ్డంకి కాకుండా ఉండే ప్రపంచాన్ని సృష్టిద్దామన్నారు.

అంబికపల్లి అగ్రహారం గ్రామంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన పోలీసులు
- పత్రాలు లేని 9 బైకులు స్వాధీనం

రామచంద్రపురం, మేజర్ న్యూస్ : రాబోవు జనరల్ ఎలక్షన్ ఫలితాల దృష్ట్యా బయట వ్యక్తుల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు రామచంద్రపురం మండలంలోని అంబిక పల్లి అగ్రహారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సూపర్ ఇండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.శ్రీధర్ ఆదేశాల మేరకు రామచంద్రపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.రామకృష్ణ ఆధ్వర్యంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.దొర రాజు రామచంద్రపురం సబ్ ఇన్స్పెక్టర్ కే సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది మరియు కేంద్ర బలగాల సహాయంతో మంగళవారం ఆకస్మికంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించగా సరైన రిజిస్ట్రేషన్ పత్రాలు లేని 9 మోటార్ సైకిల్‌లను స్వాధీన పరుచుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారని డీఎస్పీ బి.రామకృష్ణ తెలిపారు. సదరు వాహనాల యజమానులు సరైన పత్రాలు తీసుకురావాలని లేని యెడల రికార్డు లేని మోటార్ సైకిల్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కొత్తగా ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు బయట నుంచి వచ్చి అంబికపల్లి అగ్రహారం గ్రామంలో ఉంటున్నట్లయితే వారి వివరాలను తెలియపర్చాలని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ బి.రామకృష్ణ తెలిపారు.

రంపచోడవరంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడవరంలో ఎన్టీఆర్ జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఉమ్మడి తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థిని మిరియాల శిరీష దేవి, మాజీ ఎమ్మెల్యే చిన్నంబాబు రమేష్, ఎన్డీయే కూటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని మిరియాల శిరీషదేవి ఆధ్వర్యంలో మహానీయుడు, మహా మనిషి, తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు జయంతి కార్యక్రమం సందర్భంగా రంపచోడవరం మండల ప్రధాన కేంద్రంలో మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు ఎన్టీఆర్ జయంతి కార్యక్రమంలో భాగంగా పండ్లు , రొట్టెలు పంపిణీ చేసి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం నియోజకవర్గ టీడీపీ మాజీ ఎమ్మెల్యే చిన్నంబాబు రమేష్, టీడీపీ సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీదేవి, ఎన్డీయే కూటమి అభ్యర్థిని భర్త మఠం విజయభాస్కర్, రాజవొమ్మంగి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బొదిరెడ్డి త్రిమూర్తులు, టీడీపీ నాయకులు గణజాల తాతారావు, వాసంశెట్టి గంగాధర్, కె.లోకేష్, వివిధ మండలాలకు చెందిన తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఉపాధి కులీలకు వేసవి సౌకర్యాలు కల్పించాలి

కాకినాడ,మేజర్‌న్యూస్ : మండు వేసవిలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలకు ఏ రకమైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి టెంట్లు మంచినీళ్లు మెడికల్ కిట్లు వంటి సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ దడాల సుబ్బరావు డిమాండు చేశారు.ఆయన మంగళవారం కాకినాడ జిల్లా కరప మండలం వాకాడ గ్రామంలో ఉపాధి పనుల వద్దకు వెళ్లి కూలీల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ కూలీల పోరాటాల ఫలితంగా అమలులోకి వచ్చిన ఉపాధి హామీ పథకం ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా నీరు కారుతోందని, ఈ పథకాన్ని కాపాడుకోవడం ద్వారా మాత్రమే కూలీలకు ఎంతో కొంత మేలు జరుగుతుందన్నారు. గతంలో కూలీలకు పని ప్రదేశంలో అనేక సౌకర్యాలు ఉండేవని, వాటిని నేటి ప్రభుత్వాలు ఎత్తివేశాయని దీనితో కూలీలకు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా కూలీలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఏ రకమైన ఇన్సూరెన్స్ సదుపాయం లేదని కావున కూలీలు మరణిస్తే ఐదు లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఘనంగా నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు

చింతూరు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక వ్యక్తి, మహానాయకుడు నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 101వ జయంతి కార్యక్రమాన్ని చింతూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెల వెంకటేశ్వరరావు, యూనిట్ ఇంచార్జ్ పొదిలి రామారావు, మండల ఉపాధ్యక్షులు వాస శ్రీరామ్‌మూర్తి రెడ్డి, మండల కార్యదర్శి ముత్యాల శ్రీరామ్, మండల సీనియర్ నాయకులు పసుపులేటి సల్మాన్ రాజ్, యూనిట్ ఇంచార్జ్ అనిగ చంద్రయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్ర చిన్న ముత్తయ్య, బూత్ ఇన్చార్జిలు మరియు యూత్ నాయకులు సోయం రవితేజ, పీసం ధులయ్య, కుం బాలకృష్ణ, శ్యామల వినోద్ కుమార్, రాజు, ఎస్. శ్రీను మోహన్, రఘు మండల నాయకులు ప్రసంగి, సన్యాసిరావు, సత్యనారాయణ మీడియం కొండయ్య, మహిళా నాయకురాలు నాగలక్ష్మి, ఫాతిమా, సోయం లతా తదితరులు పాల్గొన్నారు.

వేదవశాస్త్ర ప్రవర్తక సభ
చారిటబుల్ ట్రస్ట్ 73వ వార్షికోత్సవ వేడుకలు

అంబాజీపేట,మేజర్‌న్యూస్ : మండలంలోని గంగలకుర్రులో శ్రీ గోదావరి మండల వేదవశాస్త్ర ప్రవర్తక సభ చారిటబుల్ ట్రస్ట్ 73వ వార్షికోత్సవ వేడుకలు జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం స్వగృహంలో రెండవ రోజు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా వేదపఠనంతో గ్రామపదక్షిణ గావించారు. వేదపఠనంతో ఆ ప్రాంతం సస్యశ్యామలం గా విరాజిల్లుతుందని ప్రముఖ వేద పండితులు గుళ్ళపల్లి సీతారామ శ్రీహర్ష ఘనాపాఠీ అన్నారు. ఇలాచేయడం వల్ల లోకహితం కలుగుతుందన్నారు. అనంతరం పరీక్షల నిర్వహణాధికారి, ట్రస్టు సహాయ కార్యదర్శి భమిడిపాటి యజ్ఞేస్వర ప్రసాద్ పర్యవేక్షణలో వేద శాస్త్ర, శ్రాత, స్మార్త, అపర, ఆగమ విద్యలలో వేద పరీక్షలు నిర్వహించారు. సుమారు 250 మంది విద్యార్థులు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి హాజరయ్యారు. పరీక్షా అధికారులుగా కడియాల సీతారామ అవధాని ఘనాపాఠీ, గుళ్ళపల్లి సీతారామ శ్రీహర్ష ఘనాపాఠీ, కర్రా సోమసుందర శర్మ తదితరులు వ్యవహరించారు. వేద పరీక్షలకు ఇతర రాష్ట్రాల నుండి విద్యార్థులు హాజరయ్యారు.

సీజనల్ వ్యాధులపై చేపడుతున్న చర్యలపై సమీక్షా సమావేశం

కాకినాడ, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన సబ్ యూనిట్ ఆఫీసర్లు, ఫైలేరియా సిబ్బంది మరియు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ కలిసి వెక్టార్ బోర్న్ డిసీజెస్‌పై చేపడుతున్న చర్యలపై సమీక్షా సమావేశం నిర్వహించినారు. దీనిలో భాగంగా కేసులు నమోదయిన ప్రాంతాలలో (డెంగ్యూ & మలేరియా) 60 నుండి 70 గృహాలలో సంబంధిత పిహెచ్‌సి/యుఎల్‌బి సిబ్బంది సహకారంతో ఫీవర్ సర్వే, యాంటీ లార్వాల్ ఆపరేషన్స్, స్పేస్ స్ప్రే, ఫాగింగ్, ఐఆర్ఎస్ వంటి చర్యలు చేపట్టుబడుచున్నవి. అదే విధముగా గత సంవత్సరం నమోదు కాబడిన డెంగ్యూ & మలేరియా కేసులు నమోదు కాబడిన ప్రాంతాలను సమస్యాత్మకమైన ప్రాంతాలుగా గుర్తుంచి, 5నుండి 8 వారములు యాంటీ లార్వాల్ ఆపరేషన్స్ నిర్వహించుటకు ప్రణాళిక చేపట్టవలసినదిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశించితిరి, ప్రతి వారము ఫ్రైడే డ్రై డే కార్యక్రమమును పకడ్బందీగా నిర్వహించి లార్వా ఎలిమినేషన్ జరుగునట్టు పర్యవేక్షణ చేయవలసినదిగా ఆదేశించితిరి.ఈ కార్యక్రమములో డా. ఆర్.రమేష్, జిల్లా లెప్రసీ మరియు ఇంచార్జి జోనల్ మలేరియా అధికారి జోన్-2, వారు, జిల్లా మలేరియా అధికారి ఎస్.భాస్కరరావు, ఎంవో ఎఫ్ఆర్‌టిసి డాక్టర్ సాయి రోహిత, మునిసిపల్ హెల్త్ అధికారి డా. పృధ్వి చరణ్ మరియు కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

బాణా సంచా విక్రయాలు నిషేధం
- సిఐ రవికుమార్

పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ : ఓటర్ల లెక్కింపు ముగిసేవరకు బాణాసంచా సామాగ్రి విక్రయాలు నిషేధమని పెద్దాపురం సిఐ వై.రవికుమార్ అన్నారు. ఎన్నికల సంఘం, జిల్లా ఎస్పి మరియు డిఎస్పి కె.లతాకుమారిల ఆదేశాల మేరకు పెద్దాపురం పోలిస్‌స్టేషన్ పరిధిలో గల బాణాసంచా తయారీ కేంద్రాలను ఆయన ఎస్సై వెలుగుల సురేష్‌తో కలసి తనిఖి చేశారు. దీనిలో భాగంగా వారు తెలుపుతూ జూన్ 4న ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న నేపధ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 6వ తేది వరకు ముందస్తు చర్యలలో భాగంగా బాణాసంచా అమ్మకాలు నిషేధించడం జరిగిందన్నారు. ఏమైనా సామాగ్రి అమ్మినా, నిల్వ ఉంచిన కఠిన చర్యలు చేపడతామని బాణాసంచా తయారీదారులను హెచ్చరించారు. పోలిస్ సిబ్బంది పి.సురేష్, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎన్టీఆర్ జయంతి

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కొవ్వూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కొవ్వూరు పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. విజయ విహార్ సెంటర్లో, బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ విగ్రహాల వద్ద నివాళులు అర్పించారు. మెయిన్ రోడ్ లో బాటసారులకు ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దాయన రామకృష్ణ, ద్విసభ్య కమిటీ సభ్యులు జేవిఎస్ చౌదరి, కంటమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, పొట్రు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తండ్రి కోసం రక్తదానం

కాకినాడ, మేజర్ న్యూస్ : జన్మనిచ్చిన తండ్రి ఆరోగ్యం కోసం రక్తదానం చేయడానికి కుమార్తె ముందుకు రావడం అందరిని ఆలోచింపజేసింది అనడంలో సందేహం లేదు. గోదావరి ఎరువుల కర్మాగారం విశ్రాంతి అధికారి జగిర్దార్ ప్రేమ్ కుమార్‌కు స్థానిక ఇన్నోదయ హాస్పిటల్ వైద్యులను సంప్రదించగా ఆరోగ్యా రీత్యా సర్జరీ అవసరం అవడంతో సర్జరీ సమయంలో రక్తం అవసరం ఉంటుందని ముందు జాగ్రత్తగా సేకరించి ఉంచాల్సిందిగా వైద్యులు సూచించారు. ఆయన పెద్ద కూతురు ఎన్నారై లావణ్య రక్తదానం చేయడానికి ముందుకువచ్చి స్థానిక రోటరీ బ్లడ్ బ్యాంకులో రక్తాన్ని అందించారు. బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కామరాజు అన్ని పరీక్షలు చేసి రక్తాన్ని సిద్ధం చేశారు. ఇన్నోదయాలో డాక్టర్ శివప్రసాద్ నేతృత్వంలో సర్జరీ విజయవంతమైంది. రక్తాన్ని అందించడానికి సొంత మనుషులే అంగీకారం తెలపకపోవడమే కాక ప్రత్యామ్నాయంగా రక్త సేకరణకు ప్రయత్నాలు చేయడం ప్రస్తుతం సాధారణమైపోయింది. అయితే మొదటిసారిగా రక్తాన్ని ఇస్తున్న లావణ్య ఏ మాత్రం భయపడక బ్లడ్ బ్యాంక్ వైద్య సిబ్బంది చేసిన సూచనలను పాటించి రక్తాన్ని అందజేసింది. జన్మనిచ్చిన తండ్రికి ఈ సేవ అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పడమే కాక అమలు చేసి పలువురికి ఐకాన్ గా నిలవడం అభినందనీయం. ప్రేమ్ కుమార్ సమాజానికి చేసిన సేవలను దృష్టిలో ఉంచుకొని రక్తాన్నందించేందుకు పలువురు ముందు వచ్చినప్పటికీ వారందరినీ వారించి తండ్రికి అందించే సేవగా భావిస్తానని రక్తాన్ని ఇచ్చింది.

ఇన్నోదయ హాస్పిటల్ సీఈవో లావణ్య మాట్లాడుతూ తండ్రి ఆరోగ్యానికి పిల్లలు తపన పడటం సహజమైనప్పటికీ రక్తాన్ని ఇవ్వడానికి ముందుకు వచ్చి ఇవ్వడమే కాక ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదిస్తూ ఆరోగ్య అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం పట్ల ఆమె కొనియాడారు. ఇన్నోదయ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందించడానికి నిష్ణాతులైన వైద్యులను నియమించడమే కాక అందుకు అవసరమైన వైద్య పరికరాలను అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నామని లావణ్య వివరించారు. తక్షణ వైద్య సేవ అందించడానికి ప్రత్యేక విభాగాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె గుర్తు చేశారు.

వైసిపి గెలుపు కోరుతూ శ్రీనివాస్ దంపతుల ప్రత్యేక పూజలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : వైసిపి పార్టీగెలుపు అవకాశాలు మెరుగుపరచాలని రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ దంపతులు ఆలయాలను సందర్శిస్తున్నారు. మంగళవారం జంగారెడ్డిగూడెం లోని శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో దర్శనం చేసుకుని ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఎన్నికలు పూర్తయి ఓట్ల లెక్కింపు దగ్గర పడుతున్న సమయంలో నాయకులు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రధాన ఆలయాలను సందర్శిస్తున్నారు. వారి వెంట తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి ఎన్నికల ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, నాయకులు చిట్టూరి అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం- ప్రిన్సిపాల్ శిరీష

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రావి శిరీష తెలిపారు. కళాశాల నందు సైన్స్ గ్రూప్ లైన ఎంపీసీ, బైపిసి గ్రూపులకు ఇంగ్లీషు, తెలుగు మీడియం అందుబాటులో ఉందని అలానే ఆర్ట్స్ గ్రూపులు సిఈసి, హెచ్ ఈ సి తెలుగు మీడియం, ఒకేషనల్ సిఎస్ఈ ఇంగ్లీష్ మీడియంలో బోధించడం జరుగుతుందన్నారు. నాడు నేడు ద్వారా ప్రతి తరగతి గదిలో ఎల్ఈడి స్క్రీన్స్, గ్రీన్ చాక్ బోర్డ్స్ఈ యాదాది ఏర్పాటు చేశారన్నారు. విద్యార్థిని విద్యార్థులకువిడి విడి గా హాస్టల్ సదుపాయం, అలానే పాఠశాలలో టాయిలెట్ బ్లాక్స్, ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి సదుపాయం కల్పించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ అవకాశం మండలంలోని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె కోరారు.

అక్రమ కలప వ్యవహారంలో...
మరో ముగ్గురు 'అటవీ' ఉద్యోగులపై చర్యలు!
- రేంజ్ ఆఫీసర్, సెక్షన్ ఆఫీసర్, గార్డు సస్పెన్షన్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : అక్రమ కలప వ్యవహారంలో మరో ముగ్గురు శాఖ ఉద్యోగులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతంలో టేకు చెట్లు మాయం చేసిన వ్యవహారంలో గతంలో ఒక డిఆర్ఓ గార్డును సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా రంపచోడవరం అటవీ శాఖ రేంజ్ అధికారి ఆజాద్, మారేడుమిల్లి సెక్షన్ ఆఫీసర్ సుమంత్, ఫారెస్ట్ గార్డు శివారెడ్డి ని సస్పెండ్ చేశారు. ఈ విషయాన్ని డీఎఫ్ఓ నరేంద్రియన్ ధ్రువీకరించారు. మారేడుమిల్లి మండలం దేవరపల్లి సెక్షన్ పరిధిలో సుమారు 500 టేకు చెట్లు మాయం కావడంతో దీనిపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విచారణ జరుపుతున్నారు. గతంలో టేకు చెట్లు నరికి అక్రమంగా రవాణా చేసిన స్మగ్లర్లకు అటవీశాఖ ఉద్యోగులు కొంతమంది సహకరించినట్లు పలు ఆరోపణలు వచ్చాయి. దీంతో డిఆర్ఓతోపాటు ఒక గార్డుపై గతంలో అధికారులు చర్యలు తీసుకున్నారు. కాగా తాజాగా మరో ముగ్గురిపై సస్పెన్షన్ వేటు పడింది. దీనిపై ప్రాథమికంగా రంపచోడవరం డిఎఫ్ఓ నరేంద్రియన్ విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు రెండు రోజుల్లో ఇస్తామని డిఎఫ్ఓ విలేఖరులకు తెలిపారు.